TIMES OF VARTHA (11-06-24)F_times of varha main (13-2).qxd 6/11/2024 7:17 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 11 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 328 | పేజీలు 07 | వెల : 6/-


## ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే



**రుణమాఫీకి విధివిధానాలు రూపొందించండి**

**పూర్తి డేటా సేకరించి, ప్రణాళిక సిద్ధం చేయండి :**

**అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీర్చాల్సిందేననీ, దానికి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ. 2లక్షల వరకు రుణాలున్న రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలని ఆదేశించారు. కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎస్ నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తి స్థాయి వివరాలతో పాటు అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూలై నుంచి కొత్త క్రిమినల్ చట్టాల అమలు

**పరుగు ప్రారంభించిన 3.0 సర్కారు**

**వచ్చే మూడు నెలలకు లక్ష్యాల నిర్దేశం**

**అగ్నిపథ్‌ను సమీక్షించనున్న రక్షణశాఖ**



**న్యూఢిల్లీ:** భారత ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడం కోసం ఒకేసారి 71మందికి తన కేబినెట్‌లో ప్రధాని మోదీ చోటు కల్పించారు. ప్రమాణం చేసిన రెండోరోజే కేంద్రప్రభుత్వంలోని కీలక శాఖలు పరుగు ప్రారంభించేశాయి. రాబోయే వంద రోజుల కోసం కార్యాచరణ ప్రణాళిలను సిద్ధం చేసుకునే పనిలో ఉన్నాయి. ఉదాహరణకు, అగ్నిపథ్ పథకాన్ని సమీక్షించి, అందులో అవసరమైన మార్పులను చేసే పనిని రక్షణ శాఖ ప్రారంభించేసింది. ఎగుమతుల రంగంలో రక్షణ పరికరాలకు మరింత ప్రచారం కల్పించేలా కొత్త వ్యవస్థకు రూపకల్పన చేస్తోంది. భారత్ నుంచి ఆయుధాలు, మందుగుండు కొంటున్న మిత్రదేశాలకు సహాయకంగా కార్పస్ ఫండ్‌ను ఏర్పాటుచేయనున్నారు. రక్షణ ఆయుధగారం అమ్ములపొదిలోకి అదనంగా కే9 వజ్రా ఆర్టిలరీ తుపాకులు, విదేశీ జెట్లలో వాడే ఇంజన్లు చేరనున్నాయి. నౌక దళం కోసం కొంటున్న రఫెల్ ఎమ్ ఫైటర్ జెట్లపై చివరి దశ చర్చలను వెంటనే ప్రారంభించాలని రక్షణ శాఖ నిర్ణయించింది. రక్షణ పరికరాల అభివృద్ధి సంస్థ అయిన డీఆర్‌డీవోలో సంస్కరణలకు శ్రీకారం చుట్టనున్నారు.

**అంతర్గత భద్రత:** కొత్త క్రిమినల్ చట్టాలను జూలై ఒకటి నుంచి అమలుచేసేందుకు కేంద్ర హోం శాఖ సిద్ధమవుతోంది. సెప్టెంబరు 30 లోగా సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చినట్టుగా జమ్ము, కశ్మీర్‌లకు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం హోంశాఖ ముందున్న ముఖ్యమైన సవాల్. మణిపూర్ జాతి కలహాలను అదుపులోకి తీసుకురావడం మరో క్లిష్టమైన లక్ష్యం. ఈ పనులన్నీ మూడు నెలల్లో పూర్తయ్యేలా హోం శాఖ ప్రణాళికలు రచిస్తోంది.

**సుపరిపాలన:** జీవన సౌకర్యాల మెరుగుదలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. పౌర సమస్యల పరిష్కారాన్ని మరింత సులభతరం చేస్తూ కొత్తగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నారు. ప్రక్రియలోని జాప్యాన్ని, ఉద్యోగుల పింఛనులోని సమస్యలను నివృత్తి చేస్తూ.. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉమ్మడి పెన్షన్ నిబంధనలను ప్రవేశపెట్టనున్నారు. రక్షణ శాఖను దీనినుంచి మినహాయించారు. ప్రభుత్వ సేవల పూర్తిస్థాయి డిజిటలైజేషన్, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థల్లో ఈ-ఆఫీసను ప్రవేశపెట్టనున్నారు.

**విద్య, నైపుణ్యం:** విద్యారంగంపై మండలస్థాయి నుంచీ సమగ్ర పర్యవేక్షణకు వీలుగా పాఠశాల విద్య స్థాయిలో డిజిటలైజేషన్‌ను సాధించడం కేంద్ర విద్యాశాఖ పెట్టుకున్న అతి ముఖ్య లక్ష్యం. ఇక రెండో ప్రాధాన్య లక్ష్యం డ్రాపవుట్ల నివారణ. స్కూల్‌బోర్డుల స్థాయిలో సమగ్ర మూల్యాంకన విధానాలను

మిగతా 7లో..

## నిర్ధారణకు వచ్చాకే నివేదిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాళేశ్వరంప్రాజెక్టు పై చేపడుతున్న న్యాయ విచారణ కొనసాగుతోంద ని జస్టిస్ పిసి ఘోష్ తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పరిశీలించామని పేర్కొన్నా రు. బ్యారేజీల ఇంజినీర్ల నుంచి వివరాలు తీసుకున్నామని, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారణ కు పిలుస్తామని స్పష్టం చేశారు. లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకుంటున్నామని, పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే నివేదిక ఇస్తానని వెల్లడించారు. సో మవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కె భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పనిచేసిన ఇంజినీర్లతో ఆ యన సమావేశమయ్యారు. విశ్రాంత ఇంజినీర్ ఇన్ ఛీఫ్ మురళీధర్ రావు కూడా పిసి ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని వి చారణ కమిషన్ ఛైర్ పర్సన్ జస్టిస్ పిసి ఘోష్ చె ప్పారు. సాంకేతిక అంశాలపై విచారణ తర్వాత ఆర్థిక అంశాలపైదృష్టి సారించనున్నట్లు పేర్కొన్నా రు. విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, మూడు ఆనకట్టలను తాను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. విచారణ ప్రక్రియలో భాగంగా విశ్రాంత ఇఎన్‌సిలు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, సిఈ చంద్రశేఖర్, ఎస్‌ఈ బసవరాజు, ఈఈలు యాదగిరి, ఓంకార్ సింగ్ ఇవాళ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై వారి నుంచి వివరాలు తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో వివిధ అంశాలపై ఘోష్ ఆరా తీశారు. డిజైన్లు, నిర్మాణం, నమూనా అధ్యయనాలు, నిర్వహణ, తదితరాల గురించి తెలుసుకున్నారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా పిలుస్తానన్నారు. పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే నివేదిక ఇస్తానని తెలిపారు. నెలాఖరులోగా గడువు ముగిసే అంశాన్ని ప్రభుత్వం చూసుకుంటుందని జస్టిస్ చెప్పారు. ఆనకట్టలను పరిశీలన చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదిక ఇస్తుందని వివరించారు. కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదుల్లో చాల అంశాలు ఉన్నాయని భూసేకరణ, పరిహారం అంశాలను కూడా కొందరు పేర్కొన్నారని వెల్లడించారు. కమిషన్‌కు సంబంధం లేని అంశాలపై ప్రభుత్వానికి సూచనలు చేస్తామని చెప్పారు. విజిలెన్స్ విభాగం అన్ని వివరాలు ఇచ్చిందని, వాటిని కూడా పరిశీలిస్తానని అన్నారు. కమిషన్ పని కాకపోయినా ప్రజల కోసం తగిన రక్షణ చర్యలు, మరమ్మతులు చేయాలని చెప్పానని అందుకు అనుగుణంగా ఇంజినీర్లు, సంస్థలు పనులు చేస్తున్నాయని జస్టిస్ పిసి ఘోష్ తెలిపారు.

## స్పీకర్ పదవి దక్కేదెవరికీ?

- కీలక శాఖలు బిజెపికే... ఏ పార్టీకి పొంచి ఉన్న ప్రమాదం?
- నాయుడు, నితీష్‌ల షరతులు ఫలప్రదం అయ్యేనా?
- ప్రదాని మోడీ మతవాదం నుండి సెక్యులర్ ప్రభుత్వ పాలన కొనసాగేనా?
- తెలుగుదేశం పార్టీ అధినేతకు అచ్చొచ్చిన పార్లమెంటు ఎన్నికలు
- నాటి కూటమిలో చక్రం తిప్పిన చంద్రబాబు నాయుడు నేటి ఎన్డీఏ కూటమిలో మళ్ళీ చక్రం తిప్పేనా?



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి (ఖాజా భాయి)

రాజకీయ పండితులు, సేఫలాజిస్టులు, సర్వే ఫలితాలను తారుమారు చేస్తూ భారతీయ జనతా పార్టీ, ఎన్‌డిఏ కూటమితో జతకట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నరేంద్ర మోడీ హ్యాట్రిక్ ప్రధానిగా ప్రమాణం ప్రమాణస్వీకారం చేశారు. అంతేగాక చక చక 30 మంది క్యాబినెట్ హోదా మంత్రులతో పాటు 59 మంది సహాయ మంత్రులుగా పార్లమెంట్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కూటమిలో ప్రధాన పక్షాలైన చంద్రబాబు నాయుడు, బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లు ఆశించిన కీలక శాఖలలో కొన్నిటికి కేటాయిస్తారా? లేక ఆ శాఖలన్ని తమ వద్దనే ఉంచుకొని మిగతా శాఖలలో కొన్నింటిని తమ పార్టీ ఎంపీలకు, మిగతావి ఎన్‌డిఏ కూటమి పార్లమెంట్ సభ్యులకు కేటాయిస్తూ పాలన సాగిస్తారా అన్న అంశంపై దేశ ప్రజలు వేచి చూస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు భావిస్తున్నట్లుగా గత పది సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాలలోని ఎన్నికైన ప్రభుత్వాలను కీలక శాఖలైన ఈడి, ఇన్కమ్ టాక్స్, సిబిఐలతో పాటు ఎన్ఐఏ, వంటి రాజ్యాంగ సంస్థలతో ప్రభుత్వాలను అతలా కుతలం చేసి అధికారంలో వచ్చే విధంగా సహకరించే శాఖలు వారి వద్దనే ఉంచుకుంటారా, లేక కొన్ని శాఖలను ఎన్‌డిఏ కూటమిలోని ప్రధాన పక్షాలైన తెలుగుదేశం, జెడియు పార్టీలకు ఇస్తారా అన్న అంశంపై మమ్మరంగా చర్చ జరుగుతుంది. అంతేగాక దేశ రక్షణ పరిధిలోని రక్షణ శాఖతో పాటు ఇదే సంఘ శాఖలను బిజెపి ఇతర పార్టీలకు కేటాయిస్తారా అన్న అంశంపై కూడా ముమ్మరంగా రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. భవిష్యత్తులో పార్టీలు మారిన పార్లమెంట్ సభ్యులను పార్టీ ఫిరాయింపుల చట్టం కింద నియంత్రించాలన్న, పార్టీలో కలుపుకోవాలని కీలకమైన పాత్ర నిర్వహించే స్పీకర్ పదవిని భారతీయ జనతా పార్టీ తన దగ్గర ఉ ంచుకుంటుందా, కూటమిలోని ఏదైనా రాజకీయ పార్టీ సీనియర్ పార్లమెంటేరియన్ ను నియమిస్తుందా వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో తిరురోగమనం వైపు పయనిస్తుంది. చంద్రబాబు భావిస్తున్న అభివృద్ధి విజన్ ను అమర్ పర్చాలంటే నెలకొని ఉన్న ఆర్థిక పరిస్థితులను అధిగమించేందుకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా అనివార్యమైంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆటకెక్కించిన అమరావతి రాష్ట్ర రాజధానిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత చంద్రబాబు నాయుడు పై ఉంది. పోలవరానికి జాతీయ హోదా, విశాఖ ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణ, అమరావతి రాజధాని లో ముస్లింల కోసం హౌస్ నిర్మాణం, 50 సంవత్సరాలు దాటిన ముస్లింల కు పెన్షన్లు, మజీద్‌లో ప్రార్ధనలు జరిపే ఇమాములకు పదివేల జీతం మస్జిదుల అభివృద్ధి ఎన్నికల అభివృద్ధి వంటి వాటికి కావాల్సిన లక్షలాది కోట్ల నిధులను కేంద్రం నుంచి తీసుకోవాల్సి ఉంటుంది.



వీటన్నిటికి నిధులు కావాలంటే కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు సత్వరం ప్రత్యేక హోదా ప్రకటించాల్సింటుంది.

**ఆంధ్ర ప్రదేశ్.. బీహార్ లకు ప్రత్యేక హోదా అనివార్యం**

ఇరు రాష్ట్రాల అధినేతలు ఆశిస్తున్న మేర ఎన్డీఏ కూటమి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వారు కోరుకున్న శాఖలను కేటాయించకుండా, ఇరు రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రకటించాల్సిన ప్రత్యేక హోదాతో పాటు కావాల్సిన నిధులను మంజూరు చేయడంలో ఆలస్యం జరిపే చోటుచేసుకునే రాజకీయ పరిణామాలపై రాజకీయ విశ్లేషకులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక


## కుల జనగణన అనంతరం బిసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు

### రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలి

### బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుండి జూన్ 19 వరకు బహుజన లెఫ్ట్ ఫ్రంట్–బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో కుల జనగణన అనంతరం బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ లకు వినతిపత్రాలుశ ఇవ్వాలని రాష్ట్ర కమిటి నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం పంపినట్లు తెలిపారు. కుల జనగణన బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహిణ విషయంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ఎన్నికల సందర్భంగా బీసి ముఖ్యమంత్రి అని ప్రచారం చేసిన బిజెపి కుల జనగణన అనంతరం బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం బీసి కులాల ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని ఐదు సంవత్సరాల్లో ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయిస్తామని, ప్రభుత్వ వివిధ నిర్మాణ అభివృద్ధ పనుల్లో 42 శాతం బీసి కులాలకు రిజర్వేషన్ అమలు చేస్తామని చేసిన వాగ్దానం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 19 వరకు రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా కలెక్టర్ లకు వినతిపత్రాల కార్యక్రమం అనంతరం 19న జరిగే రాష్ట్ర కమిటి సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్–బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు సబ్బని లత, జిల్లా కన్వీనర్ కె. శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు జన్నేపల్లి సత్యనారాయణ, బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు టి. రాజు, గంగ పుత్ర సంఘం జిల్లా నాయకురాలు దండు జ్యోతి పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

### అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆయన ఛాంబర్ లో సోమవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షిస్తూ, సూచనలు చేశారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవధను నిషేధించినందున ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవధ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాటాపూర్, సాలూర, పోతంగల్, ఖండ్ గావ్, యంచ, పోచంపాడ్, కమ్మరపల్లి, ఇందల్వాయి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిబంధలు విరుద్ధంగా వివిధ వాహనాలలో పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులకు స్థానికంగానే షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో గోశాల నిర్వాహకుల సహకారం తీసుకోవాలని అన్నారు.



సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధలు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఎక్కడబడితే అక్కడ పశువులను వధించకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, రాజేశ్వర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగన్నాథ చారి, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ ఏ.ఓ సిద్ధిరాములు, నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ సాజిద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జగన్ మోహన్




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యాయునిగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశం ఆదివారం హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొండల్ రెడ్డి (రంగారరెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు), ప్రధాన కార్యదర్శిగా రాజ వర్ధన్ రెడ్డి (నాంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు) ఎన్నిక కాగా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ (నిజామాబాద్ అసోసియేషన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు) ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పాటు పూర్తి కార్యవర్గాని ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాలు సమస్య పరిష్కరణ కోసం కృషి చేస్తానని న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్, యువ న్యాయవాదులకు స్టీఫండ్ న్యాయవాద వృత్తి సంక్షేమ నిధిని పెంచేందుకు కృషి చేస్తానన్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### నమోదైన 135 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్






ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణిని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం నుంచి మళ్ళీ పునరుద్ధరింపజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ





తెలంగాణ రాష్ట్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఎంపీలుగా గెలుపొంది కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించి నాయకులను నిజామాబాద్ హనుమాన్ ఎమ్మెల్యే మర్యాదపూర్వ కలిసి ఘనంగా సన్మానించారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి, అంచెలంచెలుగా ఎదిగి, బిజెపి పార్టీని ప్రజల దగ్గరకు చేసి, ప్రజల మన్ననలు పొంది ప్రధాని మోదీ నాయకత్వంలో 3.0 కేంద్ర కేబినెట్లో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ కు తెలంగాణ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజల తరపున మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు .

## నూతన దేవాలయ గురువుల గృహాలకు భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త – మెండోరా



దూదిగాం సిఎస్ఐ సంఘ పాస్టరేట్ లోని నూతన దేవాలయ మరియు గురువుల గృహములకు మెదక్ అధ్యక్ష మండల ఇన్చార్జి బిషప్ రైట్.రేవ్ ప్రొఫెసర్ డాక్టర్ కే రూబేను మార్కు మెదక్ అధ్యక్ష మండల వైస్ చైర్మన్ రేవ్ విన్సన్ మినిస్ట్రియల్ బోర్డు రేవ్ జయానంద్ ఎడ్యుకేషనల్ బోర్డు ఈబర్ గోదావరి డిసిసి చైర్మన్ రేవ్ సామ్యూల్ రిజిస్టర్ టోనీ రేవ్. శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ దూదిగాం ఇంచార్జ్ రేవ్ ఎం ప్రసాద్ గురువుల వారిచే భూమి పూజ చేసినారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆరాధనలో ఇన్చార్జి బిషప్ రూబెన్ మార్క్ నిర్ధారణ పొందిన భక్తులను ఉద్దేశించి ఏసుక్రీస్తును సొంత రక్షకునిగా నమ్మి అంగీకరించుటయే క్రైస్తవ ముఖ్య లక్షణం ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో నడవాలని బైబిల్ లోని భక్తులను సూచనల ద్వారా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ గురువులు స్థానిక ట్రెజరర్ జాన్ వెస్లీ సెక్రటరీ కనకరాజ్ స్త్రీల మైత్రి సంఘ సభ్యులు యువతీ యువకులు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు.

## వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలో గల వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు నగర అధ్యక్షుడు ఎస్. కే. అషూర్ మాట్లాడు తూ ప్రభుత్వ మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లో కొనసాగుతున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పై అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. హాస్టల్ సమస్యలకు జిల్లా మేనేజర్ పద్మ నిర్లక్ష్యం, చేతివాటం కారణమని భావిస్తున్నామన్నారు. ఈ హాస్టల్లో నిరుపేద, దిగువ మధ్యతరగతి మహిళలు చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారన్నారు. వసతి గృహంలో ఉంటున్న మహిళలు నెలకు రూ.3500/– చెల్లిస్తున్నా నాణ్యమైన భోజనం ఉండడం లేదన్నారు. గతంలో ఉన్న వైఫై సౌకర్యం కూడా ఎత్తేయడంతో ఆన్లైన్ క్లాసులు వినలేకపోతున్నారన్నారు. వెంటనే వైఫై రీచార్జ్ చేయాలన్నారు. తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు వెంటనే హాస్టల్ ను సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నగర నాయకులు సృజన్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పేట సంఘం బాధ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



వ్యాయామ ఉపాధ్యాయుల పదవి ఉన్నతీకరణ అయిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ ను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పై విషయాను సారం గత కొన్ని సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుల అప్గ్రేడిషన్ సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల అబ్రిడేషన్ సమస్య తీరిందని, పాఠశాలలో ఉన్న విద్యార్థుల క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడ్ అయిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం జిల్లా పరిషత్ పాఠశాలలు 79, ప్రభుత్వ పాఠశాలలో 9, మొత్తం 88 పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు ఉన్నతీకరించబడ్డాయన్నారు. జిల్లాకు 88 పోస్టులు మంజూరు చేయబడ్డాయని దీనికి సహకరించిన రాష్ట్ర సంఘ అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వర్ రావు కు, అధ్యక్షుడు డాక్టర్ రాఘవరెడ్డికి, ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి గౌడ్ కు ఈ సందర్బంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వాయ్యమా ఉపాధ్యాయ సంఘ చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డికి, జిల్లా సంగం మాజీ అధ్యక్షుడు. అనిల్, రిటైర్డ్ వ్యాయమ ఉపాధయ్యులకు, ఈ సమస్య పరిషరానికి తమవంతు సహకరించిన వివిధ ఉపాధ్యాయ సంఘాలకు, పండిత వాయ్యమా ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ, వీరితో పాటు ఈ సమస్యను పరిష్కారానికి సహాయపడిన పత్రికా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు .

## పెద్దలు పనికి.. పిల్లలు బడికి..

### బడిబాట కార్యక్రమంలో జెడ్పిచైర్మెన్

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

పెద్దలు పనికి,పిల్లలు బడికి అనే నినాదంతో, సోమవారం జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు మాక్లూర్ మండలము లోని మదన్ పల్లి,మరియు ముత్యాంపల్లి గ్రామంలో ఉపాధ్యాయులుతో కలిసి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి, పెద్దలు పనికి, పిల్లలు బడి కి అనె నినాదంతో గ్రామంలో అందరికి అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అమ్మ ఆదర్శపాఠశాలలో జరుగుతున్న పనులను, అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొన్ని పనులు మగిలియుండగా, రెండు రోజులలో పని పూర్తి చెయ్యాలని అదేశం ఇచ్చారు. ఒడ్డెడ్ పల్లి గ్రామంలో, ఉపాధి హామీ కూలీలతో కలిసి, పనికి అందరు రావాలని, 100రోజుల జాతీయఉపాధిపనిని,అందరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పరంగా డైలీ ఒక్కొక్కరికి ఎంత పని చెయ్యాలని వివరించి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ తోపాటు ఎంపీడీఓ క్రాంతి. ఏఈ /పి ఆర్ శ్రీనివాస్, 2 వ కార్పొరేటర్ రాయి సింగ్, ఎంపీటీసీ గోవూరి ఒడ్డెన్న, ఆయాగ్రామాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
11-06-2023
3

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



సమాచార హకు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి ఎం ఏ సలీమ్ అన్నారు.సోమవారం బోధన్ పట్టణంలోని నీటిపారుదల శాఖ అతిథి గృహంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సలీం మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం సమాచార హక్కు చట్టం ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు లేకపోవడం,వాటిపై అధికారులకు పూర్తిగా అవగాహన లేకవడం సిగ్గుచేటన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులను ఏర్పాటు చేసి వాటిపై సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి మరియు ఆపిలేట్ అధికారుల పేర్లు, హెూదా, ఫోన్ నెంబర్లు ఉండేలా చూడాలని కోరారు.సామాన్యులు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ అధికారికి సమాచారం కొరినట్లైతే సంబంధిత అధికారి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సెక్షన్ 18(1) ప్రకారం రాష్ట్ర కమిషన్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చని సంబంధిత అధికారికి ఫిర్యాదు చేసిన రోజు నుండి ప్రతి రోజు 250 రూపాయల చొప్పున 25వేల రూపాయల వరకు జరిమాన పడే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు.ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని ప్రభుత్వానికి చెప్పే బాధ్యత ఉందని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో తీర్పులు ఇచ్చిందని తెలిపారు.ప్రభుత్వ పాలన సవ్యంగా ఉండాలన్నా, అవినీతిని అరికట్టాలన్నా, సత్యంకోసం, స్వేచ్ఛకోసం, నీతికోసం, ప్రజా శ్రేయస్సు కోసం, సంక్షేమ అభివృద్ధి ఫలాల కోసం భావించాలన్నారు.అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడం సహ చట్టం లక్ష్యం అని తెలిపారు.ఈ చట్టం అనేక రకాల సమాచారాన్ని వెలుగులోకి తీసుకు వస్తున్నందున, జనరంజక పాలన, ప్రజాశ్రేయస్సు సాధ్యపడతాయన్నారు. మరికొన్ని చోట్ల ఏ అధికారి ఏ తప్పుడు కాంట్రాక్ట్ ద్వారా ప్రజాధనం వృధా చేస్తున్నాడో తెలియదని ప్రభుత్వం నుంచి సమాచారం అడిగినప్పుడు మాత్రమే వాస్తవాలు బయటకొస్తాయని,అలాంటి తప్పులు మళ్ళీ జరగకుండా నివారించడం సాధ్యపడుతుందని తెలిపారు. సహ చట్టం అన్ని శాఖల పనితీరును ప్రశ్నించింది, ఆయా శాఖల్లో జరుగుతున్న పనుల గురించి ఎప్పటికప్పుడు సకాలంలో ప్రజలకు తెలియచెప్పిందని,ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా అమలు కావడానికి సమాచార హక్కు చట్టం వారధిగా నిలుస్తున్నదని తెలిపారు.అధికార యంత్రాంగం పొరపాట్లు చేయకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ప్రజాశ్రేయస్సుకు భంగం కలిగించే చీకటి పనులను అంతం చేయడానికి అండగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అక్రమాలకు పాలుపడిన వారి చిట్టాలను వెలుగులోకి తీసుకొచ్చి పేదవాళ్లకు భరోసానిచ్చిందని తెలిపారు. ప్రతి పౌరుడికి చట్టబద్ధమైన హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ పర్వేస్, అలియాస్ ఖదీర్, డివిజన్ కార్యదర్శి సయ్యద్ మౌలానా, డివిజన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్, డివిజన్ ప్రతినిధులు మహమ్మద్ లాయహుద్దీన్, నర్సింలు రాజు శ్రీనివాస్, మహమ్మద్, వాజిద్, మహమ్మద్ అక్తార్, షేక్ జావిద్, ఎండి అహ్మద్, ఎండి మోసిన్, నజీర్ ఖాన్, మహమ్మద్ అయుబ్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి..

**కార్మికుల సమస్యలపైన ఎప్పుడైనా తమను కలవ వచ్చు**

**ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుద్దారం మురహరి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కృష్ణ ఆదిత్యను కోరిన ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం. సోమవారం అశోక్ నగర్ లోని లేబర్ కమిషనర్ రాష్ట్ర కార్యాలయంలో కమీషనర్ ను మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.బుద్దారం మురహరి పలు రకాల కార్మిక సమస్యలపైన కమిషనర్ తో అరగంట పాటు చర్చించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక రంగంతోపాటు వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికుల కనీస వేతనాల పెంపుకు కృషి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఇవ్వవలసిన సభ్యత్వాలు, రావలసిన భీమా పాలసీలు, మరీ ముఖ్యంగా కార్మికుల భీమా పరిహారం, మెంబర్ షిప్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని గుర్తు చేశారు. అదేవిధంగా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమలలో నెలకొంటున్న పలు సమస్యల పైన తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ పారిశ్రామిక రంగాలలో పని చేస్తున్న మహిళలకు రక్షణ చర్యలతో పాటు సమయపాలన పాటించేల పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలుండేలా జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. అదేవిధంగా నిర్మాణ రంగంలో పని చేస్తున్న మహిళా కార్మికులకు ప్రసవ పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పై అంశాలపై స్పందించిన కమీషనర్ కార్మికుల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని మరో రెండు నెలల్లో ఆన్లైన్ ఇబ్బందులు అన్ని తొలగి పోయేలా చర్యలు చేపడతామని అవసరమైతే సర్వర్ ను పెంచి ఇబ్బందుల నుండి కార్మికులకు ఉపశమనం కల్పించేలా కృషి చేస్తానని కృష్ణ ఆదిత్య హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలపైన ఎప్పుడైనా తనను కలవ వచ్చని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటే మా వంతు ప్రయత్నం సహకారం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్కచెను సాయిబాబా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా తీగల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, హైదరాబాద్ నగర మాజీ మేయర్,టీకేఆర్ విద్యాసంస్థల అధినేత తీగల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు మీర్పేట్ లోని టీకేఆర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.జన్మదిన వేడుకల కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ వందేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తీగల కృష్ణారెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. టీకేఆర్ కళాశాల పేరుతో విద్యాసంస్థను నెలకొల్పి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.టీకేఆర్ జన్మదిన వేడుకలకు అభిమానులు ప్రముఖులు వందలాదిగా తరలిరావడంతో టీ కే ఆర్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

# వందేమాతరం ప్రతిభ పురస్కారాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



పోచంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 సంవత్సరం ఎస్ఎస్సి పరీక్షలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బడి పిల్లలకు ప్రతిభగల పిడుగులు అన్న నినాదంతో వందేమాతరం ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమాన్ని హైదరాబాద్ రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాలకు 2023 24 సంవత్సరంలో విద్యార్థిని యూస్రఖన్ అశ్రఫ్ ఖాన్ ప్రధానోపాధ్యాయులు జి శుభని వందేమాతరం ఫౌండేషన్ వారు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఎల్‌ఓసి చెక్కు అందచేత..

**ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిట గొప్ప వరం : బండి రమేష్**


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ముఖ్యమంత్రి సహాయనిదిలో భాగంగా ఎల్ఓసిని అందచేసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లోని రైల్వే ట్రాక్ వద్దగల గుడిసెలలో నివసిస్తున్న సంగేపుల బక్కయ్య, అనారోగ్యంతో(లంగ్స్ ఇన్ఫెక్షన్) బాధపడుతుండగా అతని కుమారుడు శ్రీకాంత్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుని సంప్రదించగ బండి రమేష్ ద్వారా వారిని నిమ్స్ హాస్పిటల్ కు పంపించి ఎస్టిమేషన్ లెటర్ తెప్పించి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోగ వారికీ ఒకలక్ష డెబ్బై అయిదు వేయిలు 1,75,000/- మంజూరు అయినాయి. ఆ చెక్కును బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



| Abandoned/ Unclaimed Vehicles List | | | |
|---|---|---|---|
| AP29J6411 | TS07FV7207 | AP29BX0127 | AP28AQ4706 |
| TS11EL1871 | AP11AD1824 | TS07FC4248 | OD18G1103 |
| AP11AB7481 | TS08FH6658 | TS07JL0339 | TS07HN3853 |
| AP11AF1185 | AP10AE4272 | AP11AA5717 | AP29D1489 |
| AP23AC5231 | AP24Q8315 | AP02AZ4123 | AP28CD6092 |
| AP05BQ4395 | AP24AH5861 | TS07FL4950 | AP29AS1264 |
| AP29BG3139 | TS08EP5208 | AP28AQ7137 | AP29C4790 |
| AP29BX9706 | AP29S7717 | AP28AG2545 | AP11Q3968 |
| AP11AJ5837 | AP11AR9680 | AP24AT1386 | AP09AV3806 |
| AP11Q9319 | TS04ED9463 | AP28AP1162 | AP11AC2261 |
| AP29AH5767 | | | |

వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడి జరిమానాలు చెల్లించకుండా వదిలి వెళ్ళిన వాహనాలు,వదిలి వేయబడిన వాహనాలను చట్ట ప్రకారం బహిరంగ వేలం వేయడం జరుగుతుందని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాల యజమానులు తమ వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించి వాహనాలపై ఉన్న జరిమానాలు చెల్లించి తమ వాహనాన్ని తీసుకువెళ్లాలని ఇన్స్పెక్టర్ తెలిపారు.లేని పక్షంలో సదరు వాహనాలను చట్ట ప్రకారం బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు అన్నారు.

# నీట్ యూజి ఫలితాల్లో జరిగిన అవకతవకలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నీట్ యూజీ ఫలితాల్లో జరిగిన అవకతవకలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐపీఎస్యు జిల్లా బాధ్యుడు బోడ అనిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతు జూన్ 4న విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయని, 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఎన్.టి. ఎ) ప్రకటించిందని, ఇందులో 8 మంది విద్యార్థులు ఒకే సెంటర్కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం అన్నారు. అదేవిధంగా పరీక్షలో కొంతమంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారని, నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుందన్నారు. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలన్నారు. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలన్నారు. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని, ఎన్.టి.ఎ ప్రకటించిన ఫలితాలలో వెల్లడవుతుందన్నారు. అంటే మార్కుల ప్రకటనలో ఎన్.టి.ఏ డొల్లతనాన్ని తెలియజేస్తుంది పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కల్పిస్తారని అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్.టి.ఎ ప్రకటించిందని వివరించారు. కానీ దేని ఆధారంగా ఏ మెథడ్స్ ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుంచి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారు..? పాట్నా, గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇది భారతదేశంలో జరిగిన అతిపెద్ద పరీక్ష స్కామ్ గా మారిందని ఆరోపించారు. ఈ స్కామ్ వల్ల డాక్టర్ చదువుదామనే లక్షాలాది మంది భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని, ఎన్.టి.ఎ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయన్నారు. గత సంవత్సరం సి.యు. ఈ.టి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్.టి.ఎ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరి కాదన్నారు. దీని ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వినయ్, బాల్ భీమ్, ఆకాశ్ లు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి నిధులు రికవరీ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ స్టడీ సర్కిల్ లో గత సంవత్సర కాలంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామబాద్ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. డీఎస్సీడీవో శశికళ, ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జ్ వార్డెన్ ఎస్. మారుతి లు ఈ అక్రమాలకు మూల కారణమని ఆరోపించారు. వీరిద్దరూ కలిసి కిందిస్థాయి సిబ్బందిని వేధించి మరీ, వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ పోటీ పరీక్షల సన్నద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్లు వీరికి ఆదాయ వనరులుగా మారాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించడం మరిచి, ఆస్తులు పోగేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ స్టడీ సర్కిల్లో ఒక్కో విద్యార్థికి రూ.75 ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. నాసిరకం భోజనం, సౌకర్యాలలేమితో తక్కువ మంది హాజరైనా, 100 మంది హాజరవుతున్నారని లెక్కలు రాసి, నిధులు కాజేశారన్నారు. ప్రశ్నించిన విద్యార్థులపై బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. సంక్షేమ హాస్టల్ సిబ్బందితో స్టడీ సర్కిల్లో పనులు చేయించుకుని, బినామీ పేర్లతో జీతాలు నొక్కేస్తున్నారన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలు వసూలు చేశారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో గత రెండు సంవత్సరాల నుంచి నేటి వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ళు, స్టడీ సర్కిల్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి, మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేనిచో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అశుర్, జిల్లా నాయకులు నసీర్, నాగేష్, సలీం, వర్ధన్, సమీర్, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు రోజు సందర్భంగా నోటుబుక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల వల్బపూర్ గ్రామానికి చెందిన విశ్రాంతి ఎసిపి సంతె గంగాధర్ కుమార్తె, స్నేహాంజలి పుట్టినరోజు సందర్భంగా వల్లభపూర్ పాఠశాల విద్యార్తిని విద్యార్థుల లందరికి సరిపడా, బడిబాట సందర్భముగా నోటు పుస్తకాలు పంపిణి చేశారు. కార్యక్రమములో సంతె గంగాధర్ తోపాటు, నోటుపుస్తకాల దాత స్నేహంజలి. పాఠశాల ప్రధానోధ్యాయులు శ్రీనివాస్, గౌడ్ మహేష్, ఆశ, మరియు సంజీవ్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
11-06-2023


# నేటికీ వివక్షతకు గురవుతున్న మహిళలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు, ఆడపిల్లలకు నేటికీ సమాజంలో విలువ లేకుండా ఉందని, నేటికీ వారు వివక్షతకు గురవుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జిల్లా గౌరవాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంకె రజిత లు ఆరోపించారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో ఐద్వా నాయకురాలు రఫీయా అధ్యక్షతన హాజీపూర్ మండల సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయిన నేటికి మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆరోపించారు. జిల్లాలో సైతం మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తమ బాధలను ధైర్యంగా చెప్పుకునే అవకాశం సైతం లేక మహిళలు మనోవేదన గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల, ఆడపిల్లల సమస్యలను ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారం చేసే దిశగా ఐద్వా పని చేస్తుందని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. హాజీపూర్ మండల కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా పెంద్రం కళావతి, అధ్యక్షురాలుగా ఉగ్గే ఉమా, ప్రధాన కార్యదర్శిగా జి మానస, ఉపాధ్యక్షురాలుగా కే అర్చన, సహాయ కార్యదర్శిగా జి అనిత, కమిటీ సభ్యులుగా కే సులోచన, జి రాజుబాయి, నయిమున్నిసా, బి పద్మ, కె జయశ్రీ, ఏ స్వరూప తదితరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్.బి.నగర్ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించడం జరిగిందని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని,టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 3, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 2, పార్క్స్ సంబంధించిన 1 వచ్చిన దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. పున్నా నాయక్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శాంతిఖని గనిని సందర్శించిన ఏరియా జిఎం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి ఏరియాలోని శాంతిఖని గనిని సోమవారం ఏరియా జిఎం ఏ మనోహర్ సందర్శించారు. ముందుగా ఆయన గని కార్యాలయంలో గనికి సంబంధించిన మ్యాప్ లు, ప్లాన్ లను పరిశీలించి, అనంతరం గని లోకి దిగి, పని ప్రదేశాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈసందర్భంగా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి,ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో,అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం గని అధికారులకు ఆయన గనిలో ఉత్పత్తి పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో శాంతిఖని గ్రూప్ ఏజెంట్ విజయ్ ప్రసాద్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, గ్రూప్ ఇంజనీర్ బసవరాజు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లాలోని స్వచ్ఛంద సేవ సంస్థలు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ వేడుకల సందర్భంగా రక్తదానం చేయాలని జిల్లాలోని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మంచిర్యాలలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ లో పింగిలి రచిత రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి పట్టణానికి చెందిన మాంటిస్సోరి పాఠశాల 2012 పదవ తరగతి పూర్వ విద్యార్థులు పది మంది రక్త దానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రక్త దాతలను అభినందించి, వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్తదానానికి ఎవరు ముందుకు రాకపోవడంతో తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం దొరక మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదాతలు ముందుకు వచ్చి, రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన అనంతరం యువకులు అవయవ దాన అంగీకార పత్రాలను రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, రక్త దాతలు కంది సాయి కుమార్, పోలు వర్షిత్, దుమ్మని శివ సాయిరాం, కొక్కెర శ్రీకాంత్, చీర్ల విక్రం, గిరినాల సాయికుమార్, అరిగొల్ల వెంకటేష్, సాయి బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె పూరి గుడిసె దగ్ధం అయిన ఘటన సోమవారం మండల పరిధిలోని అన్నారి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్థులు బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం పడిశాల సువార్త వయస్సు 52 తనకు ఉన్న పూరి గుడిసె ప్రమాద వశాత్తూ కాలి బూడిద కావడం తో బట్టలు బియ్యం కొంత మేరకు డబ్బులు కాలిపోయినట్లు వాపొత్తు తెలిపారు. నిశ్రయురాలు అయిన నాకు ఆశ్రయం కల్పించి ఆదుకోవాలని కోరారు.

## సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రవేశం పొందండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణంలోని సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు పొందగలరని పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్, ప్రధానోపాధ్యా యుడు జె పురుషోత్తం లు సోమవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో సుమారు 200 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణ పరిసర ప్రాంతాలలోని ఆసక్తి గల తల్లిదండ్రులు పాఠశాలలో అడ్మిషన్ల కొరకు జూన్ 12 నుండి జూలై 31 వరకు ప్రవేశం పొందాలని సూచించారు. పాఠశాలలో బస్సు సౌకర్యంతో పాటు ప్రతిభావంతులైన ఉపాధ్యాయ బృందం కలదన్నారు. అదేవిధంగా పాఠశాలలో అన్ని సౌకర్యాలతో పాటు ప్రభుత్వ సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పాఠశాలలో మినరల్ వాటర్ సౌకర్యం సైతం కలదన్నారు.

# నాలా పక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు నాలా, ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ మూసాపేట డివిజన్ పరిధిలోని రామారావు నగర్ కబీర్ నగర్ పాండురంగ నగర్ స్నేహపురి కాలనీ ప్రాంతాల్లోని పలునాలాలను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, స్థానిక నాయకుల తో కలిసి పరిశీలించారు. అధిక వర్షపాతం నమోదైన సందర్భంలో ఈ నాలా పక్కన ఉన్న ప్రాంతాలు ముంపునకు గురయ్యేవి దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు ఈ నేపథ్యంలో రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నాలా పరివాహక ప్రాంతాన్ని, ఇక్కడ జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో నాలా పక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇక్కడ జరుగుతున్న నాలా పూడికతీత పనులను రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ ఎస్ ఇ చంద్రశేఖర్ రెడ్డితో రమేష్ మాట్లాడారు. రిటైనింగ్ వాల్ తోపాటు పైన స్లాబ్ వేసి పూర్తిగా మూసివేయాలని సూచించారు లేనిపక్షంలో వర్షాకాలంలో దోమల ముసిరి ప్రజలు వ్యాధిన పడే అవకాశం ఉందన్నారు. అవసరమైన పక్షంలో నాలాల నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు బండి రమేష్ పేర్కొన్నారు.కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ మూసాపేట డివిజన్ పరిధిలోని రామారావు నగర్ కబీర్ నగర్ పాండురంగ నగర్ స్నేహపురి కాలనీ ప్రాంతాల్లోని పలునాలాలను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో నాలా పక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇక్కడ జరుగుతున్న నాలా పూడికతీత పనులను రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ ఎస్ ఇ చంద్రశేఖర్ రెడ్డితో రమేష్ మాట్లాడారు. రిటైనింగ్ వాల్ తోపాటు పైన స్లాబ్ వేసి పూర్తిగా మూసివేయాలని సూచించారు లేనిపక్షంలో వర్షాకాలంలో దోమల ముసిరి ప్రజలు వ్యాధిన పడే అవకాశం ఉందన్నారు. అవసరమైన పక్షంలో నాలాల నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, పోటీ చేసిన కార్పొరేటర్లు సయ్యద్ బాబు, గోపాల్ రెడ్డి, గోపి శెట్టి రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సతీష్ గౌడ్ డివిజన్ నాయకులు నరసింహ యాదవ్, విఠల్ రెడ్డి, భరతమ్మ ,సీనియర్ నాయకులు ,డివిజన్ నాయకులు మారియో మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి మృతిపై విచారణ నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ, అస్వస్థతకు గురై, మృతి చెందిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు వేముల రాజయ్య మృతిపై విచారణ నిర్వహించి, బాధ్యులపై చర్య తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, విధుల్లో అస్వస్థతకు గురైన కార్మికుడిని ఆస్పత్రికి తరలించకుండా, ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆయన ఇంటికి తీసుకువెళ్లి, వదిలేశారని, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకో వెళ్లేసరికి, మృతి చెందాడని తెలిపారు. సకాలంలో రాజయ్య ను ఆసుపత్రి తీసుకువెళ్తే, బతికే అవకాశాలు ఉండవచ్చునన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రాజయ్య మృతి చెందాడని ఆరోపించారు. గతంలో ఇదే మున్సిపల్ లో పనిచేసే ఇద్దరు కార్మికులు సైతం ప్రమాదానికి గురైయ్యారని గుర్తు చేశారు. అయినప్పటికీ అధికారులలో మార్పు రాలేదని, కార్మికుడి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. కార్మికుడు మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మృతి చెందిన కార్మికుడి కుటుంబంలో ఒక్కరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులందరికీ రక్షణ పరికరాలు ఇచ్చి, ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ చేయించాలన్నారు.

## జిఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలోని ఎనిమిది పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న 50 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు జిఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు)జిల్లా ప్రధాన కార్యదర్శి డి బ్రహ్మానందం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్లో కొనసాగుతున్న ప్రీ మెట్రిక్ హాస్టల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెంబర్ 60 ప్రకారం 15,600 రూపాయల వేతనాలు చెల్లిస్తున్నారని, అదేవిధంగా ఈఎస్ఐ, ఈపిఎఫ్ అమలు చేస్తూరని తెలిపారు. ఒకే శాఖకు చెందిన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు కావడం లేదని, ప్రతినెల వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో పని చేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు జిఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేసి, ప్రతి నెల 10 లోపు వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా వారికి ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, రాజేశ్వరి, అనిత, మల్లేశ్వరి, సునీత, లక్ష్మీ, పద్మ, ప్రేమలత, అనసూర్య, టి లక్ష్మి, కె లక్ష్మీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనిధి నృత్యాలయం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు

**అలరించిన చిన్నారి ఆరాధ్య**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

జిల్లాలోని సిసిసి నస్పూర్ లో కూచిపూడి నాట్య గురువు కాపుడి వసుధ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన పట్టణానికి చెందిన సునార్కర్ ఆరాధ్య నిర్వహించిన నృత్య ప్రదర్శన వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భారతీయ సాంప్రదాయంలో కూచిపూడి నృత్యానికి గొప్ప స్థానం కలదని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ కూచిపూడి కళా సంస్థ అయిన రుద్ర కూచిపూడి కళాక్షేత్రం ప్రశంస పత్రాన్ని, రుద్ర కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపకులు మాచిరాజు రాజేష్ చేతుల మీదుగా ఆరాధ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, నృత్య గురువులు కాపుడి వసుధ, మోహిని, గట్టు రేఖ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వారసుల వయస్సు పెంపు

**ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



గత కొంత కాలంగా సింగరేణి ఉద్యోగుల వారసుల ఉద్యోగ వయస్సు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు చేస్తున్న పోరాట ఫలితంగా, నేడు సింగరేణి యాజమాన్యం వారసుల వయస్సును 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో సింగరేణిలో సమ్మె జరిగిన సందర్భంలో సింగరేణిలోని ఐదు జాతీయ కార్మిక సంఘాలు, అప్పటి గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ తో డిప్యూటీ సి ఎల్ సి సమావేశంలో చేసుకున్న సమ్మె ఒప్పందం మేరకు ఉద్యోగుల డిపెండెంట్ ఉద్యోగుల వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని యాజమాన్యం ఉత్తర్వుల పేర్కొంది.ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షుడు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు కృషి ఫలితంగా కార్మికుల పిల్లల వయస్సు 40 సంవత్సరాలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇది ఏఐటీయూసీ విజయంగా అభివర్ణించారు. అదేవిధంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ)నేతలు మాట్లాడుతూ, ఐఎన్టియుసి నాయకుడు బి జనక్ ప్రసాద్, ఐఎన్టియుసి యూనియన్, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యే ల కృషి ఫలితంగానే వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. ఏది ఏమైనా ఎన్నో సంవత్సరాలుగా కార్మికుల ఆకాంక్ష మేరకు కార్మికుల వారసుల ఉద్యోగ వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ కావడం ఆనందదాయకం.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
11-06-2023




# అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ పథకాలు

**తన పేరు చెప్పుకొని దండాలు చేస్తే సహించేది లేదు**

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం తగదు**

**ఎన్నికల కోడ్ తో ఆగిన అభివృద్ధి పనులు**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ పథకాల్లో ప్రాదాన్యత కల్పిస్తామని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. సోమవారం ఆయన నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మరమ్మ-సడవలమ్మ జాతరలో పాల్గొని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. నక్కలపల్లి కొత్తగూడెం వాడలో ఉపాధి హామీ పథకం కింద ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గం కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజలను కలిసి, వారి సమస్యలు పై ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చెన్నూరు పెద్ద చెరువులో చేపల వేట విషయంలో బెస్తవాళ్ళు, ముదిరాజ్ ల మధ్య తలెత్తిన వివాదం పరిష్కారం కోసం రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇల్లులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ తో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ఆగిపోయాన్నారు. తన పేరు చెప్పుకొని నియోజకవర్గంలో ఎవరైనా భూ దందాలు, ఇసుక దందాలు చేస్తే సహించేది లేదన్నారు. ఎక్కడో ఒక దగ్గర జరిగితే సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, తన పేరు చెప్పి ఎవరైనా అక్రమ దందాలు చేస్తే చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిందని, ప్రజల కోసం మంచి పనులు, అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. అహంకారం తో ఉన్న జగన్, కేసీఆర్ ప్రభుత్వాలను ప్రజలు ఓడించారని, కేంద్రంలో బిజెపికి కనీస మెజార్టీ ఇవ్వకుండా ప్రజల గుణపాఠం చెప్పారన్నారు. మిషన్ భగీరథ పథకం విఫల పథకమని, దేశంలోనే అతిపెద్ద స్కాముగా మిషన్ భగీరథ పథకాన్ని అభివర్ణించారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల రూపాయల అవినీతి ఏ విధంగా జరిగిందో, మిషన్ భగీరథ పథకంలో సైతం వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. నియోజకవర్గంలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా 100 బోర్లు వేశామన్నారు. తనని ఎమ్మెల్యే గా గెలిపించిన నియోజకవర్గ ప్రజలు తన తనయుడు వంశీకృష్ణ ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు కోరుకునే అభివృద్ధిని చూసి చూపటమే తన ముందున్న లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు 91 జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. భూ సమస్యలు- 30,పెన్షన్ -10, డబుల్ బెడ్ రూమ్ -3, ఉద్యోగం -2, ఇతర -46 , మొత్తం 91దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత 100% లక్ష్యంగా పని చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభం కానున్న "న్యూ ఇండియా లిటరసీ " కార్యక్రమంపై సమీక్షించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 100 శాతం అక్షరాస్యతలో నిలపడంలో అధికారులు భాగస్వామ్య కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి 15 సంవత్సరాల వయసు నిండిన వారి నుండి ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలన్నారు. మెదక్ జిల్లాలో గతంలో ఉన్న అక్షరాస కంటే మెరుగైన అక్షరాస్యత నమోదు చేసి రాష్ట్రంలో అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. దీనికోసం గ్రామస్థాయిలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని, గ్రామ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికి చదవడం, రాయడం రావాలన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి ఈ నెల 12 తారీఖున పాఠశాలలు పున: ప్రారంభంనాటికి పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలలో అన్ని పనులు పూర్తి చేయాలని, పాఠశాలలో ఉన్న స్టాక్ ను చెక్ చేసుకోవాలని పాడైపోయినటువంటి స్టాక్ లు ఏమైనా ఉంటే తీసేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏక రూప దుస్తులు కుట్టడం పూర్తిచేయాలని ,12వ తారీకు రోజున పాఠశాల విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ త్వరగా అందించాలన్నారు. పాఠశాలలో త్రాగునీరు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని , అంగన్వాడీలలో కొత్త విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు. అంగన్వాడి పాఠశాల పూర్తయిన విద్యార్థుల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని, ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాధికారి రాదా కిషన్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పల్లె నిద్ర

**బడిబాటకార్యక్రమమని విజయవంతం చెయ్యాలి**


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



బడిబాట విజయవంతానికి జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలం లో ఉన్న జక్కపల్లి గ్రామంలో పల్లె నిద్ర చేయనున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చదువుకోవడం వల్ల మానసిక పరిపక్వత సాధించవచ్చు . చదువు చాలా ఉన్నతమైనది చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చు మెదక్ జిల్లా బడిబాట విజయవంతానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అధికార యంత్రాంగం వినూత్న కార్యక్రమం జిల్లాలో ఉన్న ప్రత్యేక అధికారులకు పిలుపు మహిళా ఉద్యోగులకు వెసులుబాటు బడిడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి ప్రతి ఒక్క అధికారి 100 ఇండ్ల సర్వే చేయాలి పల్లెనిద్ర కార్యక్రమానికి రెడీ అంటున్న జిల్లా యంత్రాంగం మెదక్ జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమం విజయవంతానికి ఈరోజు రాత్రి నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలంలో ఉన్న జక్కపల్లి గ్రామంలో పల్లెనిద్ర చేనున్నారు. జిల్లాలో ఉన్న గ్రామ ,మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి ఆయా గ్రామా, మండల జిల్లా స్థాయిల్లో పల్లెనిద్ర చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో విద్య కోసం చైతన్యం చేసి , బడిడు పిల్లలందరి బడిలో చేర్పించాలని, ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేక అధికారులు గ్రామంలో ఉన్న గడపగడపకు తిరిగి విద్యా గొప్పతనాన్ని బోధిస్తూనే విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.ఆయా గ్రామ, మండల ,అధికారులు కచ్చితంగా 100 ఇండ్లను సర్వే చేసి బడిడు పిల్లలను బడికి పంపించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ఒప్పించాలన్నారు. పల్లె నిద్రలో భాగంగా అధికారులు సోమవారం రోజు రాత్రి పల్లెకు చేరుకొని నిద్ర చేసి, మంగళవారం పొద్దున గ్రామంలో ఉన్న గడపగడపకు తిరుగుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు చదువు పై అవగాహన కల్పిస్తారన్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ల సర్వేను పక్కగా చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన నల్ల కలెక్షన్ల వివరాలు సర్వేను పక్కగా చేపట్టాలని డీఎల్పిఓ నాగరాజు అన్నారు. సోమవారం బాన్సువాడ మండలంలోని దేశాయి పేట్ గ్రామంలోని రైతు వేదికలు ఏర్పాటుచేసిన ఐదు మండలాలలోని పంచాయతీ కార్యదర్శులకు మిషన్ భగీరథ సర్వే పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవోలు సత్య నారాయణ రెడ్డి, అనిత, యాదగిరి, సంబంధిత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ తరలివెళ్లిన సివిల్ సప్లై హమాలీలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని సోమవారం నాడు బాన్సువాడ సివిల్ సప్లై హామీలు చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. దీనిని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి హమాలి రేట్లు పెంచాలని, సొంత గోదాములు నిర్మించాలని, పని భద్రత కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్. లతో హైదరాబాద్ సివిల్ సప్లై భవన్ ముందు జరిగే ధర్నాకు హమాలీలు తరలి వెళ్లారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోకొత్త సాయిలు,భూమయ్య, పుట్టి సాయిలు,గంపల సాయిలు,హనుమాన్లు,రాపర్తి సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలో గత ఆరునెలలకు పైగా పెండింగ్లో ఉన్న వేతనాలను కలెక్టర్ స్పెషల్ పండు నుంచివెంటనే చెల్లించాలని ఈరోజు అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు అమరపుడి అప్పారావు, పగిడి కత్తుల రామదాసు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలో గత 8 ,9 నెలలుగా జిల్లా వ్యాపితంగా కార్మికులకు వేతనాలు అంధక కుటుంబాలు అర్థాకలతో వీదిన పడాల్సిన పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మిక వర్గం ఉన్నది. ఖమ్మం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పెండింగ్లో వేతనాలను తన స్పెషల్ పండు నుంచి వెంటనే మంజూరు చేయాలని కోరినారు. గత ప్రభుత్వంలో కార్మికులు 34రోజులు సమ్మె చేస్తే పాలక ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకుండా కార్మికులను ఇబ్బంది పెట్టినటువంటి పరిస్థితి ఉన్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేసి పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు తుళ్లూరి వెంకటేశ్వర్లు, సక్రు, మోచర్ల సూర్య ప్రకాష్, పడిశాల గోపయ్య, ఎస్కే భాష గుగులోతు హరిదాస్, చెరుకుపల్లి కొండలరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వయస్సు పెంపు ఉత్తర్వులతోపాటు విజిలెన్స్ కేసులు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల వారసుల ఉద్యోగ వయస్సు పెంపు వల్ల విజిలెన్స్ లో చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న డిపెండెంట్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సోమవారం ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ, సిఐటియు నిరంతరం 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు డిపెండెంట్ వయస్సు పెంపు విషయమై ప్రతి కార్యక్రమంలో ఈ డిమాండ్ ను పెడుతూ, ఈ డిమాండ్ ను గత ఎన్నికల్లో ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకువెళ్లడంలో సిఐటియు పాత్ర ఎంతైనా ఉన్నది. ఎట్టకేలకు యాజమాన్యం ఈ విషయంపై సర్కులర్ ను ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాడి రాములన్న జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్కే రాజు పటేల్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు, కూకట్పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కుతాడి రాములన్న జన్మదిన వేడుకలు ఎరుకుల నాంచారమ్మ దేవస్థానంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుతాడి రాములన్నను పూలమాలతో సత్కరించారు. వేడుకలకు హాజరైన భక్తులు అందరూ ఎరుకుల నాంచారమ్మను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో ఆర్కే రాజు పటేల్, శేఖర్ గౌడ్, సోమేశ్, భనిష్,వెంకట్ రాజు,స్వామి, సాయి రెడ్డి, డి రాజు, తదితరులు పాల్గొని కుతాడి రాములన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ పంచాయతీ సపాయి కార్మికుడు సూరారం సిద్ధ రాములు ఇటీవలఆరోగ్యంతోమరణించాడు. అతని కుటుంబానికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ భిక్కనూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ భిక్కనూర్ మండల గౌరవ అధ్యక్షుడు బండి శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షుడు సిద్ధ రాములు, కార్యదర్శి సత్తూరి స్వామి, ఎండి జావిద్, కే .లింగం, జి నవీన్, సురేందర్, ఎస్ లింగం, యు బాబు, కే లింగం, పెంటవ్వ, పి శ్రీను, మండల గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మ ఆదర్శ పాఠశాల' నిధులపైన అధికారుల పర్యవేక్షణ ఎంతవరకు..

**ఆ చాలీచాలని నిధులతో పాఠశాలలు మౌలిక వసతులు విద్యార్థులకు అందునా..?**

**తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్, బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి పుట్ట భాస్కర్ ఆందోళన**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



"'అమ్మ ఆదర్శ పాఠశాల'"అనే పేరుమీద తెలంగాణాప్రభుత్వం నుండి. రాష్ట్రం లో ఉండే ప్రభుత్వ పాఠశాలలా మౌలిక వసతుల కోసం కొన్నిరోజుల క్రితం కొన్ని నిధులను విడుదల చేసింది. ఆ నిధులతో ఇప్పటివరకు కొన్ని పాఠశాలలోనూ పనులు జరుగుతున్నాయి.కొన్ని దగ్గర్లో ఇప్పటివరకు ఎలాంటి పనులు మొదలు కాలేదు వేసవి సెలవులు ముగించుకొని మరో రెండు రోజుల్లో బడులు మొదలు కాబోతున్నాయి ఆలోపు పూర్తి కావాల్సిన పనులు ఇప్పటివరకు చాలా చోట్ల మొదలుకాలేదు. వచ్చిన అర్కొరనిధులతో పనులు మధ్య లోనే ఉన్నాయి..ఈ నిధుల పైన ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కూడా అంతంత మాత్రమే ఉంది.నిరుపేదలు చదువుకునే ఈ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా ఆడపిల్లల కోసం టాయిలెట్స్ ని నిర్మించవలసిందిగా తెలుగునాడు విద్యార్థి సంఘం తరఫున నేను కోరుకుంటున్నాను అని పుట్ట భాస్కర్ ఒక ప్రకటన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రారంభించిన పనులను త్వరగా పూర్తి చేసి వసతులను కల్పించవలసిందిగా ఆయన కోరారు.

## పగిడోజు వెంకటేశ్వర చారిని వరించిన విశ్వ సేవారత్న బిరుదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



విశ్వకర్మ ప్రజ్ఞా విశిష్టలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే విశ్వ సేవా రత్న బిరుదు విశ్వకర్మ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ పగిడోజు వెంక టేశ్వర చారిని వరించింది. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రంగారెడ్డి జిల్లా ఉ పాధ్యక్షులు గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పగిడోజు. వెంక టేశ్వర చారి గతంలో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వర్తించి విశ్వకర్మల అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఎల్బీనగర్ నియోజక వర్గంలో విశ్వబ్రాహ్మణులు ఏ దైవ కార్యక్రమం చేపట్టిన ఆయన ముందు వరుసలో ఉండి సేవలంది స్తారు.అన్నా అంటే నేనున్నా అంటూ విశ్వకర్మ జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పగిడోజు.వెంకటేశ్వర చారి విశ్వకర్మ జాతికి అందిస్తున్న సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం పెద్దలు హైదరాబాద్ రవీంద్రభారతిలో అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన విశ్వ సేవారత్న బిరుదుకు ఆయనను ఎంపిక చేయడం జరిగింది.తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి చేతుల మీదుగా రవీంద్రభారతిలో ఆయన విశ్వ సేవారత్న బిరుదు తో పాటుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పగిడోజు వెంకటేశ్వర చారి మాట్లాడుతూ విశ్వసేవారత్న బిరుదు అందుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు.ఈ బిరుదు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. విశ్వకర్మ జాతికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా ఉంటాయని, విశ్వసేవ రత్న బిరుదును అందించిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పెద్దలకు పగిడోజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు, విశ్వ బ్రాహ్మణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లండన్ కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవం



**కార్యక్రమంలో స్థానిక ఏసిపి హనుమంతరావు, సీఐ వెంకటేశం, బీసీ లీడర్తెల్ల హరికృష్ణ...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి


సాందీపని ఎడ్యుకేషనల్ సొసైటీ అనుబంధ సంస్థ లండన్ కిడ్స్ ప్లే స్కూల్ యాజమాన్యం ఎం. సతీష్ కుమార్, సిహెచ్. రమేష్ , ఎం. గోపి చారి, జె. మహేష్ , పి రవి, నరసింహ చారి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్ 2, రోడ్ నెంబర్ 1, ప్లాట్ నెంబర్ 27 లో లండన్ కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాలనగర్ ఏసిపి హనుమంతరావు, సూరారం సీఐ వెంకటేశం, మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, తులసి నగర్ 1 అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, తులసి నగర్ 2 అధ్యక్షులు మల్లేష్ గౌడ్, న్యూటన్ సార్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్కూల్ కి సంబంధించిన సిబ్బంది టీచర్లు ప్రసన్న లక్ష్మి, ఝాన్సీ రాణి, భారతి రెడ్డి, పూజా పాటిల్, యాజమాన్యానికి సంబంధించిన మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు రామ కృష్ణ, నాగరాజు గౌడ్, గోపీనాథ్, సాయినాథ్, వైఎస్ఆర్ రమేష్, మౌలు, బుచ్చిబాబు, ప్రకాష్ ఎల్ఐసి ఏజెంట్, కుమారి తదితరు పాల్గొన్నారు....

# ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రమేనా..?

- **ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్డెకితే వెంటనే సీజ్ చేయాలి**
- **వేసవి సెలవుల కారణంగా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టని ఆర్టిఏ అధికారులు..**
- **ఇంకో రెండు రోజులల్లో తెరుచుకొనున్న పాఠశాలలు.. ఇంకా పూర్తికానీ కొన్ని ప్రైవేట్ స్కూల్ ఫిట్‌నెస్ బస్సులు..**
- **ఆర్టిఏ అధికారులు దృష్టి సరించి పట్టుపడితే ప్రైవేట్ స్కూల్ బస్‌ల కేసులు తప్పవు...**
- **ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఉమ్మడి జిల్లాలోని వేసవి సెలవుల కారణంగా పాఠశాలలు మూత పడగా ప్రైవేట్ స్కూల్ బస్సులు ఎక్కడికక్కడే ఉ ండిపోయాయి. మరికొన్నిశుభాకార్యలకు, విహారాయత్రాలకు ప్రైవేట్ స్కూల్ బస్సులనూ అద్దెలకు ఇవ్వడంతో తాజాగా అవి కూడా ఫిట్నెస్ సమస్యలకు తలెత్తాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవేట్ స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఆర్టిఏ అధికారులు రోడ్డు పైకి అనుమతించాలి,చాలా రోజులగా కొన్ని బస్సులనూ నడపకపోవడంతో ప్రమాదల కు గురయ్యే అవకాశం ఉ ందని ఆయన అన్నారు.ఇకపై ప్రైవేట్ స్కూల్ కు చెందిన అర్హత సామర్థ్యం,డొక్కు బస్సులు,15 సంవత్సరాలు దాటి ఉన్న బస్సులు రోడ్డెకి ఆర్టిఏ అధికారులు వెంటనే ఆ బస్సులనూ సిజ్ చేయాలనీ ఆయన పేర్కొన్నారు. ఇంకో రెండు రోజులల్లో పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యం లో ఆర్టిఏ రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్, కళాశాలల యాజమాన్య లతో బస్సుల ఫిట్నెస్ తప్పనిసారి వెంటనే చేయుంచుకొవాలని అవగహన కల్పించాలని ఆయన అధికారులను కోరారు. లేని యెడల ఆ బస్సులను వెంటనే సిజ్ చేయాలని ఆయన ఆర్టిఏ అధికారు లను కోరారు.






### ఈ నిబంధనలు తప్పనిసరి

ప్రైవేట్ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయించడంతో పాటు నాలుగు వైపుల స్కూల్ పేరు ఫోన్ నెంబర్ కనిపించే విధంగా ఉండాలి. డ్రైవర్‌కు ఐదు ఏళ్ల సీనియర్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. డ్రైవర్ వివరాలను జిల్లా రవాణా అధికారులకు తీలియజేయాలి. బస్సు క్లినర్లు కొత్త వ్యక్తులు స్కూల్ బస్సులను నడుపారాదు.బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఏయిడ్ బాక్స్ తో పాటు శానిటైజర్ అందుబాటులో ఉ ంచాలి. బస్సులో డ్రైవర్‌కు కనపడేలా ఇరు వైపులా అద్దాలు,ఎమర్జెన్సీ డోర్ ఉంచాలి. బస్సుల డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో హేల్త్ ధ్రువీకరణ పత్రాన్ని అందిం చాలి. అగ్ని ప్రమాదాలు సంబావించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైర్ ఎక్సిటింగ్ విషర్ లు ఉంచాలి లేని యెడల ఆ ప్రైవేట్ స్కూల్ బస్సులనూ వెంటనే ఆర్టిఏ అధికారు లు సిజ్ చేయాలని ఆయన కోరారు. లేని యెడల తమ విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో సంబంధిత కార్యాలయాల ముందు ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. ఎంతో విలువైన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా సంబంధిత పాఠ శాలల యజమానులు అధికారులు అర్థం చేసు కొని ముందుకు సాగాలని సూచించారు. నీళ్ల రాకము నుపే కట్ట కట్టుకొని చందంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్త పడితే పెను ప్రమాదాలు నివారించవచ్చని ఆయన సూచించారు. లేనియెడల భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు సంబంధిత ఆయా శాఖల అధికారుల బాధ్యత వహించవలసి ఉంటుందని గుర్తు చేశారు.

# సంకీర్ణ సర్కారుకు సవాళ్ల స్వాగతం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

'140 కోట్ల ప్రజల ఆశీస్సులతో నా విజయయాత్ర అప్రతిహతంగా కొనసాగి తీరుతుంది' అంటూ ఎన్నికల ఫలితాలకు ముందు అంతులేని ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు ప్రధాని మోదీ. , సార్వత్రిక సమరంలో ఏకపక్ష విజయంకోసం కమలదళం కన్న కలలను కల్లలు చేసిన ఓటర్లు- లోక్‌సభలో ఏ పార్టీకీ విస్పష్ట మెజారిటీని కట్టబెట్టలేదు.విలక్షణ ప్రజాతీర్పునకు అనుగుణంగా హస్తినలో నిన్న ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైంది. వరసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ సమంచేయడం విశేషం. , తొలిసారి సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహిస్తున్న మోదీ- మిత్రపక్షాలను కలుపుకొని వెళ్తూ, దేశాన్ని ప్రగతిపథంలో పరుగులు తీయించడంలో ఎంతవరకు సఫలీకృతం కాగలరన్నదే ఆసక్తికరం. , గడచిన రెండు తడవల్లో లోక్‌సభలో భాజపాకు స్పష్టమైన బలాధిక్యత ఉండటం తో- అధికారపక్షం ఎజెండా అమలుకు ఆటంకాలేమీ పెద్దగా ఎదురుకాలేదు. , లోతైన చర్చలేమీ లేకుండానే అనేక బిల్లులు సైతం చట్టరూపం దాల్చాయి. 'ఇండియా' పేరిట చేతులు కలిపి ఈసారి ఎన్నికల బరిలోకి దిగిన ప్రతిపక్షాలు- గణనీయమైన స్థాయిలో సీట్లను చేజిక్కించుకున్నాయి. కాబట్టి లోక్‌సభలో మాట నెగ్గించుకోవడం ఎన్డీయే శిబిరానికి నల్లేరుపై నడకైతే కాబోదు. ఉమ్మడి పౌరస్మృతిని అమలులోకి తీసుకురావడం, జమిలి ఎన్నికలకు మార్గం సుగమం చేయడం వంటివాటిపై భాజపా శ్రేణులు కొంతకాలంగా దూకుడు ప్రదర్శిస్తున్నాయి. , ఎన్డీయే సర్కారు ఏర్పాటుకు భుజంకాసిన పార్టీలకు అవి ప్రాధాన్యాంశాలు కానేకావు. , కాబట్టి వివాదాల తేనెతుట్టెను కదపకుండా, సమ్మిళితాభివృద్ధి సాధనపైనే మోదీ ప్రభుత్వం దృష్టిసారించాలి! , సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ, జాతీయ సమగ్రత సమైక్యతలకు ప్రోదిచేస్తూ 'శ్రేష్ఠ భారత్' ఆవిష్కరణకు దోహదపడాలి!నాయకుల నోట పదేపదే ప్రవచితమవుతున్న అభివృద్ధి లెక్కలు-హాజనజీవన స్థితిగతులకు ఏ విధంగానూ అద్దంపట్టడం లేదు. , ఒకపక్క అనేక మంది ఆకలిదప్పులతో అల్లాడిపోతుంటే- అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మనదీ ఒకటని చంకలు గుద్దుకోవడం అర్థరహితం! , జనాభాలో ఒకశాతమైన శ్రీమంతుల దగ్గరే దేశ సంపదలో అత్యధిక భాగం పోగుపడింది. , నాణ్యమైన విద్య, వైద్యం గగన కుసుమాలవుతున్న దౌర్భాగ్య వాతావరణం లో బతుకు బండిని లాగలేక సామాన్య జనభారతం బిక్కముఖమేస్తోంది. , కొవిడ్‌హోప్రజ్వలన తరవాత దేశీయంగా అనేక కుటుంబాల ఆదాయాలు పడిపోయినట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. , అదే సమయంలో నిత్యావసరాల ధరలు నింగికి ఎగబాకాయి. , ముఖ్యంగా ఆహార ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంలో సర్కారీ అసమర్థత- ఇంటింటి బడ్జెట్లను తలకిందులు చేస్తోంది. , మొన్న మార్చిలో 7.4గా ఉన్న నిరుద్యోగిత రేటు- ఏప్రిల్‌కి వచ్చేసరికి 8.1కి చేరినట్లు సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) పరిశీలనలు చాటుతున్నాయి. , ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో పట్టణభారత యువతలో నిరుద్యోగం 17శాతానికి పెరిగినట్లు ప్రభుత్వ అంచనాలే వెల్లడించాయి. చదువులకు తగిన నైపుణ్యాలు కొరవడిన దుస్థితిలో ఉ పాధివేటలో నవతరం చేతులెత్తేస్తోంది. ఉద్యోగాలసృష్టికి అక్కరకురాని అభివృద్ధి విధానాలు యువభారతానికి అశనిపాతాలవుతున్నాయి. విత్తనాల నుంచి పంట విక్రయాల వరకు ప్రతిదశలోనూ వంచనకు గురవుతున్న రైతాంగంతో పల్లెలు కళావిహీనమవుతున్నాయి. , ఈ సమస్యలన్నీ తీరి సామాన్యుల మోముల్లో నవ్వులు విరబూసినప్పుడే భారతావని వికాసం పరిపూర్ణమవుతుంది. 'మోదీ ఎన్నిసార్లు గెలిచాడన్నది కాదు ప్రధానం3 ఫుల్ స్టార్ మోదీ పాలనలో దేశానికి ఎంత మంచి జరిగింది అన్నదే కీలకం' అన్నది ప్రధాని ఇటీవలి వ్యాఖ్య. , ఎన్డీయే ప్రభుత్వ పనితీరుకు ఇకపై అదే ప్రమాణం కావాలని యావద్భారతం ఆశిస్తోందిప్పుడు!





## యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ వర్షం..

**జలమైన రహదారులు.. అంధకారంలో పట్టణాలు గ్రామాలు.**

**భువనగిరిలో 57 ఎంఎంల వర్షం.. రాజపేటలో 53.3 ఎంఎం**

**బీబీనగర్ లో 35 ఎంఎం.. నారాయణపురంలో 28 ఎంఎంల వర్షం**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లాలో సాయంత్రం ఐదు గంటల నుండి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం ఏకధాటిగా రెండు గంటల పాటు కురిసింది. మృగశిర కార్తె మరుసటి రోజైనా సోమవారం ఆకాశం మేఘావృతమైంది. గత రెండు నెలలుగా భానుడి ప్రతాపానికి వణికిపోయిన ప్రజలకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. చిన్నపాటి వర్షం కురిసి పోతుందని భావించిన ప్రజలు ఈదురుగా లేకుండా ఏకధాటిగా రెండు నుంచి మూడు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి ఆ ఒక్కయ్యారు. అనంతరం వీచిన భారీ ఈదురు గాలులకు వృక్షాలు నేలమట్టమయ్యాయి, అనేక చోట్ల విద్యుత్ వైర్లుతెగి పడిపోవడంతో గ్రామాలకు గ్రామాలు అంధకారం లో కూరుకు పోయాయి. చిన్నపాటి చినుకులతో వర్షం కురుస్తుందనుకున్న ప్రజలు భారీ ఉరుములు మెరుపులతో వర్షం కొరియర్ తో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించింది. వినాయక చౌరస్తా, బస్టాండ్, న్యాయస్థానం చిన్నపాటి కుంటలుగా మారాయి. సాయంత్రం 6:00 నుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ ఎప్పుడు వస్తుందో చెప్పలేని స్థితిలో విద్యుత్ అధికారులున్నారు. యుద్ధ ప్రాతిపదన విద్యుత్ సిబ్బంది గ్రామాలలో తెగి పడిన విద్యుత్ లైన్లను గుర్తించి మరమ్మతి చేసేందుకు కృషి చేస్తున్నట్టు భువనగిరి ఏడి తెలిపారు.

## ఎడపల్లిలో వ్యక్తి అదృశ్యం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఈనెల 9 నుండి కనబడడం లేదని ఆ వ్యక్తి భార్య ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి... ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పల్లికొండ సాయిలు (36) అనే వ్యక్తి ఈ నెలన బయటకు వెళ్లిన తన భర్త తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో సాయిలు భార్య పల్లికొండ కల్పన సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఎడపల్లి మండలంలో భారీ వర్షం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో సోమవారం సాయంత్రం నుండి భారీ వర్షం ప్రారంభ మైంది.ఉదయం నుండి ఎండతో ఉక్కపొతగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.ఒక్కసారిగా మేఘాలు కమ్ముకొని పోవడంతో చీకటి ఆవహించింది. అంతలోనే ఉరుములు మెరుపులతో పెద్ద ఎత్తున వర్షం మొదలయింది.దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు.భారీ వర్షానికి రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
11-06-2023
7

## బకాయి జీతాలు చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికుల ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తమకు జీతాలు చెల్లించాలని కోరుతూ ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు దర్నా చేపట్టారు. తమకు గత 6 నెలలకు పైగా జీతాలు అందడం లేదని, జీతాల విషయమై అధికారులను ప్రశ్నిస్తే తమ కేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నరని అధికారుల నిర్లక్షాన్ని నిరసిస్తూ సోమవారం ఎడపల్లి లో దర్నా చౌక్ లో దర్నా నిర్వహిచారు. పారిశుధ్య కార్మికుల దర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హాజరై కార్మికులకు సంఘీబావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు సుమారు 6 నుంచి 8 నెలల జీతాలు బకాయి పెట్టారని, వీటిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. . గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో పారిశుద్ధ కార్మికులు సేవలు చేస్తున్నా వారి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు నిత్య అవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ప్రభుత్వాలు అధికారులు మారినా పారిశుధ్య కార్మికుల తల రాతలు మారడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ అధికారులకు జీతాలు ఇవ్వాలని అడిగితే ఇష్టముంటే పని చేయండి లేదంటే మానుకోండి అని బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించారు. పారిశుద్ధ కార్మికులకు కనీసం ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం ప్రభుత్వం కల్పించకపోవడం బాధాకర విషయం అన్నారు. పారిశుద్ధ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 26 ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి జిల్లాలోని పారిశుద్ధ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. సిఐటియు పిలుపులో భాగంగా ఎడపల్లి పారిశుద్ధ కార్మికులతో పాటు జాన్కంపేట్, అంబం( వై ), గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ఆయా గ్రామాల్లో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రాష్ట్ర నాయకురాలు పద్మ, స్వామి, గంగమణి, బాలమణి, అనిత, లక్ష్మణ్, పెద్ద గంగాధర్, ఎల్లయ్య, రాజు, అఫ్రోజ్ ఖాన్, లక్ష్మణ్, నాగరాజు, సాయిలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

**నిబంధన ప్రకారం ఇసుక రవాణా చేయాలి**

**ఇసుక వ్యాపారులు ఉపేక్షించవద్దు**

**ఇసుక రవాణాలో అమాయకులను బలిచేయొద్దు**

**మొక్కలు నాటి అడవులను సంరక్షించాలి**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ఎరువులు విత్తనాల కొరత లేదు.. చెరువుల సుందరికరణ జరిపి చెరువులను ఆహ్లాదంగా తయారు చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మెదక్ పట్టణంలో ఆదాయాన్ని పెంచాం మత్తుమందు, గంజాయి, మాదకద్రవ్యాలపై నిఘా పెంచాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చిన రాత్రి పగలు అనకుండా అందుబాటులో ఉంటానన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అటవీ, పోలీసు, వ్యవసాయ,హార్టికల్ ర్, కో-ఆపరేటివ్, మెప్మ, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి,మహిళ అభివృద్ధి,శిశు సంక్షేమ ,మత్స్యశాఖ ,మున్సిపల్ మైన్స్,సివిల్ సప్లై,ఎక్సైజ్ ,విద్య,విద్యుత్, పారిశ్రామిక, కాలుష్యం, లేబర్, పంచాయతీ, ఆర్ అండ్ బి, డి ఆర్ డి ఓ ,వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో కలసి ఎంఎల్ఏ డా:మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ డా మైనంపల్లి రోహిత్ రావు వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి , రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అందించడం లో మొదటి స్థానం లో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారుల పని తీరును అడిగి తెలుసుకున్నారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ వానాకాలం మొక్కలు నాటడం లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, మెదక్ నియోజకవర్గాన్ని పూల ,పండ్ల. ఔషధ మొక్కలతో ఆహ్లాదంగా తయారు చేయాలన్నారు. పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడుతూ శాంతిభద్రను పరిరక్షించాలని, ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని అక్రమ ఇసుక తరలింపు పై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇసుక వ్యాపారం చేసే వారి మీద చర్యలు తీసుకోవాలి కానీ పేదవారు సాధారణ వ్యక్తులు గృహ నిర్మాణం కోసం ఇసుక తరలించే వారి మీద కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించే వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండాలని, ఎరువులు విత్తనాల కొరత రానీయ వద్దని, విత్తనాల కొరత ఎరువుల కొరత ఉంటే అధికారులు నన్ను డైరెక్టుగా మాట్లాడవచ్చు అన్నారు. నియోజకవర్గ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. హార్టికల్చర్ శాఖపై మాట్లాడుతూ హార్టికల్చర్ శాఖను అభివృద్ధి పరచాలని జిల్లా రైతులకు హార్టికల్చర్ లో ఉన్నటువంటి మెలకువలు తెలపాలని, వ్యవసాయంలో ఆధునికత జోడించి అదనపు ఆదాయాలు ఏ విధంగా సంపాదించాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సహకార సంఘాలపై మాట్లాడుతూ సహకార సంఘాలు బలోపేతం కావాలని సహకార సంఘాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. మెప్మా శాఖ పై మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం సమున్నత స్థానం కల్పిస్తుందని, మహిళా సాధికారత తమ ప్రభుత్వ ధ్యేయమని, మహిళా సంఘాలకు రుణాలు అందించడంలో శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ పై మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉపాధి అవకాశాలు లభించాలని , ఎస్సీ ఎస్టీల అభివృద్ధి తమ ఎజెండా అని, ఎస్సీ ఎస్టీలకు సమున్నత స్థానం కల్పించబడుతుందని తెలిపారు. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ పై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహారం అందించాలని పిల్లల మానసిక స్థితిని మెరుగుపరచడం కోసం అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మత్స్య శాఖ పై మాట్లాడుతూ మత్స్య శాఖ బలోపేతం చేయాలని, దీనిపై ఆధారపడినటువంటి కుటుంబాలకు అనేక రకాల కార్యక్రమాలు అందించాలన్నారు. మున్సిపల్ శాఖ అధికారులతో మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీరు సమస్య రావద్దని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎలాంటి సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఫాగును ఎక్కువసార్లు కొట్టాలని పట్టణంలో దోమల బెడద రాకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని మున్సిపల్ పరిధిలో ఉన్న చెరువుల సుందరీకరణ చేయాలని, సుందరీకరణ చేసిన చెరువుల్లో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షించాలని కోతులకు, కుక్కలకు హాని జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ శాఖ అధికారులతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని ఇసుక వ్యాపారులని ఉపేక్షించొద్దని పేద మధ్య తరగతి కుటుంబాలు సొంత గృహ నిర్మాణాల కోసం ఇసుక రవాణాను చేస్తే సరైన దరఖాస్తు చూపిస్తే కేసులు చేయొద్దన్నారు. సివిల్ సప్లై అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై గట్టి నిఘపెంచాలని , వాటిని సప్లై చేసే వారిని కఠినంగా శిక్షించాలి అన్నారు. విద్యాశాఖ పై మాట్లాడుతూ నియోజకవర్గం లోని పాఠశాలలో ఏకరూప దుస్తులు పుస్తకాలు నాయనమైన భోజనం అందించి ఈ సంవత్సరం మంచి ఫలితాల పై దృష్టి సారించాలన్నారు. కాలుష్య నియంత్రణ అధికారులతో మాట్లాడుతూ కాలుష్య నిర్మూలించాలని ప్రజలు కాలుష్యం బారిన పడకుండా చూడాలన్నారు.లేబర్ శాఖ అధికారులతో మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని ఎక్కడ చిన్న పిల్లలు పనిచేసిన ఉపేక్షించొద్దని బడిడు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్య రాకుండా చూడాలని త్రాగునీరు ,పరిశుభ్రం దోమల నివారణ , చేయాలని పల్లెలను ఆదర్శవంతంగా తయారు చేయాలన్నారు. ఇతర శాఖ అధికారులతో మాట్లాడుతూ గొర్రెలు కొనుగోలు కోసం డబ్బులు ఇచ్చిన వారికి తిరిగి వాపస్ చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు గడపగడపకు అందించాలన్నారు . అధికారులు, ప్రజలు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న రాత్రి పగలు లేకుండా అందుబాటులో ఉంటానని కలిసి పనిచేసి ఆదర్శ నియోజకవర్గంగా మెదక్ ను తయారు చేయాలని అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాల అమలు



ప్రవేశపెట్టనున్నారు. వ్యవసాయం: సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విత్తన బిల్లులను క్లియర్ చేయడాన్ని వ్యవసాయ శాఖ ప్రథమ లక్ష్యంగా ప్రకటించింది. దీనికోసం రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజనకు వచ్చే మూడునెలల్లో రూపకల్పన చేయనుంది.

**పంచాయతీరాజ్ శాఖ:** ఇంటి కప్పు పదిమీటర్లు ఎత్తు ఉండేలా పక్కా గృహాలను ఉచితంగా పేదలకు కట్టి ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. పీఎమ్ సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ పథకం కింద ఈ పనులు చేపట్టనున్నారు. కీలక నియామకాలు: కొత్త ఆర్మీ చీఫ్‌ను త్వరలోనే కేంద్ర ప్రభుత్వ నియమించనుంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే పదవీకాలం ఇప్పటికే ముగిసినా, ఆయన సర్వీసును మరో నెలరోజులకు పొడిగించారు. కొత్త ఆర్మీ చీఫ్ ఎంపిక ప్రక్రియను వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయనున్నారు. ఇతర ముఖ్యమైన నిర్ణయాలు: కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గబ్బా, కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా వచ్చే ఆగస్టు వరకు కొనసాగనున్నారు. ఐటీ చీఫ్ తపన్ డేకా పదవీకాలం జూన్ 30తో ముగుస్తోంది. తపన్ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిఉంది.

రాయబారులు: అమెరికా, ఫ్రాన్స్‌తోపాటు ఐక్యరాజ్యసమితిలో పనిచేసేందుకు కొత్త రాయబారులను కొత్తగా ప్రకటించనున్నారు. విదేశాంగశాఖ కొత్త కార్యదర్శిని అక్టోబరు నాటికి నియమిస్తారు.

## తెలంగాణలో మూడు రోజుల్లో వానలు

**హైదరాబాద్:** తెలంగాణలో రానున్న మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈరోజు ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో మూడ్రోజుల పాటు వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలలో వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

# తెలుగు పవర్





కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న రెండు తెలుగు రా ష్ట్రాల్లోని ఐదుగురికీ సోమవారం కీలక శాఖల ను కేటాయించారు. సికింద్రాబాద్ ఎంపి కిషన్‌రెడ్డికి కేబినెట్ హోదాలో అత్యంత కీలకమైన శా ఖను కేటాయించారు. ఇది ఆయనకు లభించిన పదోన్నతిగా భావిస్తున్నారు. అలాగే తొలిసారి కేంద్రమంత్రివర్గంలో అడుగుపెట్టిన టిడిపి ఎం పి రామ్మోహన్ నాయుడుకు కూడా కేబినెట్ హోదా దక్కింది. తెలంగాణ రాష్ట్రం నుంచి మం త్రులుగా ప్రమాణస్వీకారం చేసిన సికింద్రాబా ద్ ఎంపి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి బొగ్గుల, గనుల శాఖ, బండి సంజయ్ కుమార్‌కు కేంద్ర హోం సహాయమంత్రిత్వ శాఖలను కేటాయించారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్‌డిఎ మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ తరఫున మోడీ కేబినెట్‌లో మంత్రలుగా ప్రమాణ స్వీకారం చేసిన రామ్మోహన్ నాయుడికి పౌర విమానయాన శాఖ, గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్‌కు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయమంత్రి పదవిని కేటాయించారు. బిజెపి తరఫున నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు కూడా కేంద్ర కేబినెట్‌లో స్థానం లభించగా ఆయనకు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి పదవిని కేటాయించారు. ఆయా శాఖల కేటాయింపు చూస్తే ఐదుగురికి కీలకమైన బాధ్యతలు అప్పగించినట్లు స్పష్టమవుతోంది. ఆయా రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు వీలుగా రెండు తెలుగు రాష్ట్రాల మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాముఖ్యత కలిగిన శాఖలను అప్పగించారు. వీటిలో కిషన్‌రెడ్డి ఇప్పటి వరకు కేంద్ర టూరిజం, పర్యాటక, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. ఈసారి మోడీ 3.0 కేబినెట్‌లో బొగ్గు గనుల శాఖ మంత్రిత్వ శాఖను అప్పగించారు. దీంతో ఆయనకు పదోన్నతి కల్పించినట్లు అయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు వనరుల సద్వినియోగం, విద్యుత్ ఉత్పత్తి పెరుగుదల, కొత్త ప్రాజెక్టులతో తెలుగు రాష్ట్రాల అవసరం తీర్చేందుకు వీలుగా కిషన్‌రెడ్డికి ఎంతో ముందు చూపుతో ఈ పదవిని మోడీ అప్పగించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రామ్మోహన్‌నాయుడు నూతన మంత్రివర్గంలోని అందరికన్నా చిన్న వాడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. 36 ఏండ్ల ఆయనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పౌర విమానయాన శాఖ మంత్రి పదవిని అప్పగించారు. ఈ మంత్రిత్వ శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు, ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాలతో పాటు ఇతర విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ వంటివి చాలా పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవడంతో పాటు రాష్ట్రానికి సంబంధించినంత వరకు విమానాల రాకపోకలు, వాటి సంఖ్య పెంచుకునేందుకు తద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు కేంద్ర మంత్రిగా పని చేయని రామ్మోహన్‌నాయుడుకు ఒకేసారి కేబినెట్ హోదా ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. అలాగే కేంద్ర మంత్రివర్గంలో కరీంనగర్ ఎంపిగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్‌కుమార్‌కు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి ఇవ్వడం కూడా చాలా గొప్ప విషయంగా భావిస్తున్నారు. కేంద్ర పదవుల్లో ఎంతో ప్రాముఖ్యత ఉన్న హోం శాఖకు సహాయ మంత్రిగా నియమించడంలో మోడీ ముందు చూపుగా వ్యవహరించారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీనివాస్ వర్మకు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ కేటాయించడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అంటున్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వివాదం కొనసాగుతుండగా, ఆ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను సమన్వయం చేసుకునేందుకు కూడా దోహదపడుతుందని భావించిన కేంద్రం వర్మకు ఈ పోర్ట్‌ఫోలియోను కేటాయించిందని పలువురు పేర్కొంటున్నారు. ఇక డాక్టర్ వృత్తిని నిర్వహిస్తూ విదేశాల్లో వైద్యరంగంలో స్థిరపడి సొంత ప్రాంతానికి సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లో దిగిన టిడిపి ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్ పార్లమెంటు సభ్యుడిగా ఏకంగా గెలిచి తొలిసారే మంత్రి పదవిని దక్కించుకున్నారు. గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పదవిని ఆయకు అప్పగించారు. ఈ పోర్ట్‌ఫోలియో కూడా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు ఎంతో మేలు చేస్తుంది. కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ ద్వారా రాష్ట్రంలో ఉన్న గ్రామీణ అవసరాలు తీర్చుకునేందుకు పలు ప్రాజెక్టులు మంజూరు చేయించుకునే వీలుంటుంది. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల మంత్రులకు కేటాయిచిన శాఖలు చాలా కీలకమైనవిగా భావించాల్సి ఉంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066